నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- డీఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి
- దవాఖానలో ఆకస్మిక తనిఖీ

అమ్మ ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్, జూలై 5 : జిల్లాలోని దవాఖానల్లో తప్పని సరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డీఎంహెచ్‌వో కళావతిబాయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అమ్మ హాస్పిటల్‌ను డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, ధరల పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హతలేని సిబ్బందితో దవాఖానను నడిపిస్తున్నారని, శుభ్రత లేని కారణంగా దవాఖానకు నోటీసులు సర్వ్ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం ధరల పట్టికను సైతం ప్రదర్శించాలన్నారు. ఫైర్ సేఫ్టీ మెజర్స్‌మెంట్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని, వాహనాలు నిలపడానికి పార్కింగ్ స్థలం ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్‌రెడ్డి, డీపీహెచ్‌ఎన్‌వో మంగమ్మ పాల్గొన్నారు.

అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలి..

బయ్యారం : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్యశాఖ అధికారి కళావతి బాయి వైద్యసిబ్బందిని ఆదేశించారు. మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో పలువురు డెంగీజ్వరాల బారినపడుతుండడంతో శుక్రవారం గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆమె ప్రారంభించి మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున వైద్యసిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఇండ్ల చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా విషజ్వరాలు ప్రబలే అవకాశముందని అంగన్‌వాడీ, వైద్య, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విషజ్వరాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం గ్రామంలో జ్వరాలబారిన పడిన పలువురు రోగుల ఇండ్లకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా టీ హబ్‌ను ఏర్పాటు చేసి 72రకాల వైద్య పరీక్షలు నిర్వహిసున్నదని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో పర్యటించిన డీఎంహెచ్‌వో పలుచోట్ల చెత్తాచెదారం, మురుగు నీటి నిల్వలు, దోమల సంచారం ఉండడాన్ని గమనించిన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సుధీర్‌బాబు, మంగమ్మ, వైద్యాధికారులు విజయ్, సాగర్ పాల్గొన్నారు.

ఫోరెన్సిక్ రిపోర్టు ఆధారంగా చర్యలు

మృతుల కుటుంబాలను విచారించిన ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు

రామన్నగూడెంలో యువకులను విచారిస్తున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు

నర్సింహులపేట, జూలై 5 : మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఇద్దరు యువకులు అస్వస్థతకు గురై మృతి చెందడం, మరో యువకుడు హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఘటనపై శుక్రవారం వరంగల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు ఆధ్వర్యంలో గ్రామంలో విచారణ చేపట్టారు. మృతి చెందిన బోగోజు శ్రావణ్, ఎస్‌కే రహీం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులతోపాటు గ్రామస్తులు, పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మిగిలిన యువకులను విచారించారు. అనంతరం ముంగిమడుగు గ్రామ శివారులోని కల్లు అడ్డాను పరిశీలించి, కల్లు శాంపిల్స్ తీసుకోవాలని తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై తిరుపతిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పూర్తి స్థాయిలో విచారణ అనంతరం ఫోరెన్సిక్ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, తొర్రూరు సీఐ సంజీవ్, ఎస్సై సతీశ్, ఎక్సైజ్ ఎస్‌ఐ తిరుపతి పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు

టీచర్ల పదోన్నతుల్లో అవకతవకలు

- డీఈవో రామారావుపై చర్యలు తీసుకోవాలి
- ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆందోళన

మహబూబాబాద్ రూరల్, జూలై 5 : ఉపాధ్యాయుల పదోన్నతుల వ్యవహారంలో నిర్లక్ష్యం వహించిన జిల్లా విద్యా శాఖ అధికారి రామారావుపై వెంటనే చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ, టీపీటీఎఫ్, టీఎస్ యూటీఎఫ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్థానిక ఉపాధ్యాయులు కలిసి డీఈవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్జీటీ నుంచి స్కూల్‌అసిస్టెంట్‌గా పదోన్నతి విషయంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ మహిళా ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. డీఈవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది సీనియార్టీ ప్రకారం ఆన్‌లైన్ చేయలేదని, దీంతో ఎస్సీ మహిళా ఉపాధ్యాయ రోస్టర్‌ను పురుషులకు కేటాయించి మహిళా ఉపాధ్యాయులకు పదోన్నతి రాకుండా చేశారని అన్నారు. ఈ విషయాన్ని పదే పదే డీఈవోకు చెప్పినా పట్టించుకోకుండా తన ఇష్టారాజ్యం వ్యవహరించడంతో ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. టీచర్ల పదోన్నతుల విషయంలో ఉన్నతాధికారులు స్పందించి పూర్తి విచారణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ, టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు మురళీకృష్ణ, యాకూబ్, టీపీటీఎఫ్ నాయకులు చుంచు శ్రీశైలం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు

అవగాహన సదస్సులో ఎస్సై సునంద

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై సునంద

కేసముద్రం, జూలై 5 : అమ్మాయిలను వేధిస్తే నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం ఎస్సై సునంద హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో మండలంలోని కల్వల హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు అపరిచిత వ్యక్తులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ పరిధిని దాటి సోషల్ మీడియాను ఉపయోగించకూడదని తెలిపారు. ప్రయాణ సమయంలో 'టీ సేఫ్' యాప్‌ను ఉపయోగించాలని సూచించారు. ఆపదలో ఉన్న మహిళలు టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. షీటీం వాట్సప్ నంబర్లు 8712656935, 7901142009కు కూడా ఫిర్యాదు చేయొచ్చన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం నరేందర్, భరోసా లీగల్ అడ్వయిజర్ సాహితీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

తొర్రూరు, జూలై 5 : తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కమిషనర్ శాంతికుమార్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హైవేలో సెంటర్ నుంచి అటు 50 ఫీట్లు, ఇటు 50 ఫీట్లు కాల్వ నిర్మాణ కొలతలు వేసినట్లు తెలిపారు. పాల కేంద్రం నుంచి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు 50 ఫీట్ల మీదనే నిర్మిస్తున్నామని, ఎవరూ వదంతులు నమ్మొద్దన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ చేసిన 50 ఫీట్లు వరకు కాల్వ నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, నాయకులు దొంగరి శంకర్, జై సింగ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

'పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి'

మహబూబాబాద్ రూరల్, జూలై 5 : జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాలో పనిచేసే జీపీ కార్మికులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు పది నెలలుగా వేతనాలు అందక వారి కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్, వెంకన్న, ప్రభాకర్, లక్ష్మి, వెంటమ్మ పాల్గొన్నారు.

రామన్నపేటలో శాశ్వత స్కూల్ భవనానికి కృషి

మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి

రంజిత్‌రెడ్డి, రవిచందర్‌రెడ్డిని సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

మహబూబాబాద్, జూలై 5 : జిల్లా కేంద్రంలోని రామన్నపేట కాలనీలో ప్రభుత్వ పాఠశాల కోసం శాశ్వత భవన నిర్మాణానికి లయన్స్ క్లబ్ కృషి చేస్తున్నదని ఆ శాఖ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం లయన్స్ సభ్యులు డాక్టర్ చాపల రంజిత్‌రెడ్డి, రావుల రవిచందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మహబూబాబాద్‌లోని రామన్నపేట కాలనీ, కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలోని జడ్పీఎస్‌ఎస్ స్కూళ్లలో వారి జన్మదిన వేడుకలను లయన్స్ బాధ్యుల సమక్షంలో నిర్వహించారు. లయన్స్ క్లబ్ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థులకు వాటర్ డిస్పెన్సర్, నోట్‌బుక్‌లు, టేబుల్స్, చైర్స్, బ్యాగులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు అశోక్‌రెడ్డి, సిద్దార్థ్, వెంకట్‌రెడ్డి, నెహ్రూ, చంద్రశేఖర్, జగన్మోహన్ రావు, ప్రదీప్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పీవీ ప్రసాద్, రమేశ్, సాయి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి :డీఈవో

విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో

గూడూరు, జూలై 4 : పాఠశాలలో విద్యా ప్రమాణాలతోపాటు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని డీఈవో రామారావు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు 10/10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

డోర్నకల్, జూలై 5 : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని డీఈవో రామారావు సూచించారు. శుక్రవారం ఆయన డోర్నకల్ జడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించి మాట్లాడారు. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్లానింగ్ కో ఆర్డినేటర్ డాక్టర్ విత్తనాల సుధాకర్, హెచ్‌ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు అప్పిరెడ్డి పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష్

కొత్తగూడ, జూలై 5 : కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డాక్టర్ శివప్రసాద్, సీహెచ్‌వో సంపత్‌కుమార్, హెచ్‌ఎస్ ఆంజనేయులు, రాజ్యలక్ష్మి, రోజమ్మ, మమత, శ్రవణ్, రాము, సంజీవ నాయక్ పాల్గొన్నారు.

దంతాలపల్లి పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు సన్మానం

దంతాలపల్లి, జూలై 5: మండల కేంద్రంలోని జడ్పీఎస్‌ఎస్‌లో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. అదేవిధంగా బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, మంజుల, యాకయ్య, రమేశ్, వెంకన్న, సురేందర్‌గుప్తా, హరిబాబు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు'

మహబూబాబాద్ రూరల్, జూలై 5 : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న అన్నారు. నిరుద్యోగ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం హైదరాబాద్ టీజీపీఎస్సీ ముట్టడికి వెళ్తున్న సేవాలాల్ సేన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న ప్రభుత్వం కావాలనే కుల సంఘాలు, సామాజిక ఉద్యమకారులను నిర్బంధించిందన్నారు. రాష్ట్రంలో నిరుపేదలు, నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోతీలాల్, నందులాల్‌నాయక్, రాంబాబు, రామూనాయక్ పాల్గొన్నారు.

పొంటెన్‌ను తలపిస్తున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

భగీరథ పైపులైన్ లీకేజీ

ఇండ్లలోకి చేరిన నీరు

మహబూబాబాద్ రూరల్, జూలై 5 : మండల శివారులోని బేతోలు హైవేపై శుక్రవారం మిషన్ భగీరథ పైపులైన్ లీకై నీరంతా వృథాగా పోయింది. మధ్యాహ్న సమయంలో పెద్దశబ్దంతో ఒక్కసారిగా పైపులైన్ పగిలిపోయి నీరంతా పైకి ఎగిసిపడి, పక్కనే కాలనీలోకి వరదనీరు ప్రవహించింది. భగీరథ అధికారులకు వెంటనే సమాచారం ఇచ్చినా స్పందించలేదు. సుమారు 40 నిమిషాల తర్వాత రావడంతో అప్పటికే నీటి ప్రవాహం పెరిగి కాలనీ వాసుల ఇండ్లలోకి నీరు చేరింది. బియ్యం, ధాన్యం బస్తాలు తడిసిపోయినట్లు కాలనీ వాసులు తెలిపారు. అనంతరం వాటర్‌మెన్ అటు వైపుగా వెళ్లే గేట్‌వాల్వ్‌ను బంద్ చేయడంతో నీటి ప్రవాహం తగ్గినట్లు స్థానికులు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

డోర్నకల్, జూలై 5: గుడుంబా స్థావరాలపై శుక్రవారం డోర్నకల్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ రావు మాట్లాడుతూ.. ఫకీరతండా, పూసల తండా, బోటియాతండాల్లోని గుడుంబా స్థావరాలపై దాడి చేసి 300లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఎస్సై సం తోష్ రావు, కానిస్టేబుల్స్ కృష్ణ, సైదులు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల : బాలాజీతండాలో గుడుంబా స్థావరాలపై గార్ల పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. 8 లీటర్ల గు డుంబా, 150 బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అజ్మీరా రేణాపై కేసు నమోదు చేశారు. ఎస్సై జీనత్‌కుమార్, కానిస్టేబుల్ శ్రీను పాల్గొన్నారు.

గంగారంలో..

గంగారం: జంగాలపల్లి తండాలోని గుడుంబా స్థావరాలపై దాడి చేసి 150 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసి, 35 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఏస్సై రవికుమార్ తెలిపారు. ముగ్గురుపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో గుడుంబా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: నిధానపురంలో గుడుంబా స్థావరాలపై శుక్రవారం దంతాలపల్లి పోలీసుల దాడులు నిర్వహించారు. 25లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసి, బాధ్యులైన గునిగంటి లింగయ్య, వీరబోయిన వెంకటమ్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

'యూపీ సీఎం రాజీనామా చేయాలి'

గార్ల, జూలై 5 : ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ వైఫల్యం వల్లనే బోలే బాబా ఘటనలో 121 మంది చెందారని, యూపీ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని విశ్వ సమాజ వ్యవస్థాపకుడు విశ్వ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ.. బోలే బాబా ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రూ.30లక్షలు, గాయపడిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

కేసముద్రం, జూలై 5 : చికిత్స పొందుతూ ఇంటర్ విద్యార్థిని మృతి చెందిన ఘటన మండలంలోని కోరుకొండపల్లిలో శుక్రవారం జరిగింది. ఏఎస్సై కృష్ణమూర్తి కథనం ప్రకారం.. కోరుకొండపల్లికి చెందిన జిలకర సునీతాసురేశ్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కూతురు అనురాధ(19)మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతుంది. సెకండియర్‌లో ఫెయిల్ కావడంతో కొంతకాలంగా బాధపడుతున్న ఆమె గత నెల 28న ఇంటివద్ద ఎలుకల మందు తాగింది. గమనించిన తల్లిదండ్రులు మహబూబాద్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి చెందింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

బొజ్జన్నపేటలో మరొకరు..

నర్సింహులపేట, జూలై 5 : చికిత్స పొందుతూ మహిళ మృతిచెందినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో జూన్ 4న పెట్రోల్ బాటిల్ బయటకు తీస్తున్న క్రమంలో పెట్రోల్ చుక్కలు విద్యుత్ స్విచ్ బోర్డుపై పడి మంటలు వ్యాపించి కందునూరి స్రవంతి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో ఉస్మానియా దవాఖానకు తరలించగా శుక్రవారం మృతిచెందింది. ఆమె భర్త రాజ్‌కుమార్ ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'సమస్యలను పరిష్కరించాలి'

మహబూబాబాద్ రూరల్, జూలై 5 : జిల్లా కేంద్రంలోని కేంద్రియ విద్యాలయంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కంచాలని పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్రియ విద్యాలయానికి శాశ్వత భవనం లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. వెంటనే శాశ్వత భవనం నిర్మించాలని కోరారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

మహబూబాబాద్ రూరల్, జూలై 5 : ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం తెలిపారు. శుక్రవారం కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఉచిత హాస్టల్ సదుపాయం ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆగపేటలో వైద్య శిబిరం

దంతాలపల్లి, జూలై 5 : మండలంలోని ఆగపేట గ్రామంలో దంతాలపల్లి ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వాణి ఆధ్వర్యంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చలపతి, పంచాయతీ కార్యదర్శి కోటేశ్, ఏఎన్‌ఎం ఆరోగ్య, శారద, ఆశ వర్కర్లు యాకలక్ష్మి, ఉమ, మల్లికాంబ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

దంతాలపల్లి, జూలై 5 : గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో వివేక్‌రామ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండలంలోని బొడ్లాడ గ్రామంలో లీకేజీలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు పైపులైన్ల లీకేజీలు లేకుండా జాగ్రత్త పడాలన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

డోర్నకల్, జూలై 5 : ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. ఈ మేరకు శుక్రవారం డోర్నకల్ మున్సిపాలిటీ కార్యాలయం నుంచి గాంధీసెంటర్, రైల్వేస్టేషన్, ఫస్ట్ మెయిన్ రోడ్డు, సెకండ్ మెయిన్ రోడ్లలో వైద్యసిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి సద్విజ , మున్సిపల్ మేనేజర్ ఉదయ్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అజిత్ మియా పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేస్తున్న చైత్రశ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు

తొర్రూరు, జులై 5 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని చైత్ర శ్రీ ఫౌండేషన్ చైర్మన్ మార్గం రమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని గుర్తూరు హైస్కూల్‌లో చైత్ర శ్రీ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్, నోట్ బుక్స్, ప్లేట్స్, గ్లాసులు, టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం సతీశ్‌రెడ్డి, వినూత్న, చంద్రశేఖర్, డైరెక్టర్ భాగ్యలక్ష్మి, రామ రమేశ్, సంధ్య, అనసూయ, రిటైర్డ్ గెజిటెడ్ హెచ్‌ఎం భాస్కరాచారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సింగారం రేణుక, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం తిరుమలేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఐ, కానిస్టేబుళ్లపై అట్రాసిటీ కేసు

మహబూబాబాద్ రూరల్, జూలై 5 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పోలీస్‌స్టేషన్ సీఐతోపాటు మరో నలుగురు కానిస్టేబుళ్లపై శుక్రవారం అట్రాసిటీ కేసు నమోదైంది. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. అశ్వరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్నారు. ఎస్సై శ్రీనివాస్‌ను అశ్వరావుపేట సీఐ జి తేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు సన్యాసయ్యానాయుడు, సుభాని, శేఖర్, నాగరాజు మానసికంగా వేధించడం వల్లే పురుగు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు భార్య కృష్ణవేణి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చే సింది. దీంతో సీఐ జితేందర్‌రెడ్డితోపాటు న లుగురు కానిస్టేబుళ్లపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

నర్సింహులపేట, జూలై 5: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని నోడల్ హెచ్‌ఎం రామ్మోహన్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని లోక్యతండా, అమర్‌సింగ్ తండా, గోల్‌తండా, బంగారుతండా, బోడ్కాతండా, నర్సింహులపేట స్టేజీ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పడమటిగూడెం గ్రామంలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం పూర్ణచందర్, సీఆర్పీ శేషు కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పడమటిగూడెం గ్రామంలో విద్యార్థులకు అక్షరాభాసం చేస్తున్న ఉపాధ్యాయులు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

గంగారం, జూలై 5 : అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. శుక్రవారం ఆయన మండలకేంద్రంలోని రైతు వేదిక సెంటర్‌లో నీతిఆయోగ్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సంపూర్ణత అభియాన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతు వేదిక ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గంగారం మండలం నీతిఆయోగ్ పథకానికి ఎంపికైందని, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో న్యూట్రిషన్, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అంతర్గత అంశాలపై 40 ఇండికేటర్లలో సంబందిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో నర్మద, వ్యవసాయ శాఖ ఏడీ అభిమన్యుడు, హార్టికల్చర్ ఏడీ మరియన్న, ఐసీడీఎస్ పీడీ వరలక్ష్మి, ఎంపీడీవో అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దవంగర, జూలై 5 : సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్‌బీఎస్‌కే వైద్యులు అశోక్, రేణుక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిర్మల, హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు రవికుమార్, రంజిత్, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, KUNDURU RAMESH REDDY S/o CHENNA REDDY Age: 49 yrs, Occu: Agriculture, on behalf of my minor daughter KUNDURU LAXMI (New Name), previously called KUNDURU SRILAXMI (Old Name), age: 17 yrs (minor), R/o H.No. 2-219/1, Nehru Nagar, Madikonda, Kazipet, Warangal Dist-506142. T.S. India and solemnly declare.

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565